క్లుప్తంగా

క్రీడా పరికరాలకు రూ.2 లక్షల విరాళం



వీసీ భారతికి రూ.2 లక్షల చెక్కు అందజేస్తున్న కెనరా బ్యాంకు అధికారులు

తిరుపతి(అలిపిరి): తిరుపతి పద్మావతి మహిళా వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఆర్‌సీ రోడ్డులోని కెనరా బ్యాంక్ అధికారులు రూ.2 లక్షలు విరాళం ఇచ్చారు. చీఫ్ మేనేజర్ ఉమాపతి, మేనేజర్ వినాయక, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగరాజరావు బుధవారం చెక్కును వీసీ డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ సారా సరోజినికి అందజేశారు. ఫైనాన్స్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని బుధవారం మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా.. అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

48 గంటల్లో ఫైబర్‌నెట్ సమస్యల పరిష్కారం

తిరుపతి సిటీ: ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ సంస్థ బాంక్సుల్లో సాంకేతిక సమస్యల కారణంగా ప్రసారాల్లో అంతరాయం కలిగిందని ఆ సంస్థ ఎండీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. 48 గంటల్లో సమస్యను పరిష్కరించి తిరిగి ప్రసారాలను కొనసాగిస్తామని తెలియజేశారు. అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అమ్మవారి సేవలో కలెక్టర్ లక్ష్మీశ



చంద్రగిరి (తిరుచానూరు): తిరుచానూరు పద్మావతి అమ్మవారిని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దర్శించుకున్నారు. ఆలయ వద్దకు చేరుకున్న ఆయనకు సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తలకోన హుండీ ఆదాయం రూ.7,27,193

భాకరాపేట: తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.7,27,193 ఆదాయం వచ్చినట్లు ఈవో మునిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలయంలో బుధవారం హుండీలోని కానుకలను లెక్కించినట్లు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 20 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.7,27,193, అలాగే అన్నదానం హుండీ ద్వారా రూ.12,130 వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు నాగిరెడ్డి, మంజుల, సురేష్, మధుసూదనశెట్టి, జయంత్, రాజేశ్వరి, గంగోజి, ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసన్నశర్మ, ఆలయ ఈవో జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి

ఏర్పేడు: మండలంలోని కోబాకమిట్ట గ్రామంలో ఓ మహిళపై జరిగిన దాడి ఘటనలో ఐదు గురిపై కేసు నమోదు చేసినట్లు ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు బుధవారం రాత్రి తెలిపారు. కోబాకమిట్టకు చెందిన స్వాతిపై అదే కాలనీకి చెందిన గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, నాగయ్య, హరి, జ్యోతి దాడిచేసి గాయపరిచారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైఎస్సార్ సీపీ

సార్వత్రిక ఎన్నికల నగారా మోగడంతో తిరుపతి నగరంలో రాజకీయ పార్టీల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలుచేసిన సంక్షేమ పథకాలను ఎల్‌ఈడీ స్క్రీన్‌లో చూపిస్తూ ప్రచార రథం ముందుకు సాగుతోంది. బుధవారం సాయంత్రం ఆ రథం ఎంఆర్ పల్లి సర్కిల్ వద్ద ప్రచారం చేపట్టింది. –సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి



ఎన్నికల నిబంధనలు పాటించాలి



ఎన్నికల నిబంధనలపై సూచనలు చేస్తున్న రిటర్నింగ్ అధికారి అదితి సింగ్

తిరుపతి తుడా: అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలని తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అధికారి అదితి సింగ్ కోరారు. ఆమె బుధవారం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన నిబంధనలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వాటికి అనుగుణంగా రాజకీయ పార్టీల నాయకులు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాటికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు ఎన్నికల అధికారి వెంకటరమణారెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీఎస్పీ సురేంద్ర రెడ్డి, సీఐ జయనాయక్, డీటీ జీవన్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

తిరుపతి లీగల్: అధిక మోతాదులో మద్యం తాగి ద్విచక్రవాహనం నడిపిన కేసులో తిరుపతి కొర్లగుంటకు చెందిన కే.శివకుమార్‌కు రెండు రోజులు జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు చెప్పారు. ఈ నెల 13వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో స్థానిక టీవీఎస్ సర్కిల్ వద్ద శివకుమార్ అధిక మోతాదులో మద్యం తాగి వాహనాన్ని నిర్లక్ష్యంగా నడుపుతుండడంతో ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 9 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు 9 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి



మెకానిక్‌లకు వైద్య పరీక్షలు చేస్తున్న సన్‌ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు

తిరుపతి కల్చరల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని సన్ ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి డాక్టర్ గణేష్ తెలిపారు. గాంధీ భవన్‌లో బుధవారం సన్‌ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో తిరుపతి టూవీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. టూ వీలర్స్ మెకానిక్స్‌కు షుగర్, బీపీ, థైరాయిండ్, గుండె పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ గణేష్ మాట్లాడుతూ నేడు మారుతున్న ఆహారపు అలవాట్లతో పాటు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం కారణంగా వ్యాధుల బారినపడుతున్నారని తెలిపారు. కుటుంబానికి ఆర్థిక పరిపుష్టి ఎంత అవసరమో ఆరోగ్యం కూడా అంతే అవసరమన్నారు. వృత్తి రీత్యా నిరంతరం శ్రమించే మెకానిక్‌లు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అనంతరం మెకానిక్కులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రభు, కార్యదర్శి జలంధర్, సహాయ కార్యదర్శి గురునాథాచారి, కోశాధికారి గౌస్‌బాషా, కమిటీ ఇన్‌చార్జ్ సోమశేఖర్ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతికి ప్రతీకలు తాళపత్రాలు



తాళపత్ర గ్రంథాలయంలో రాకేష్ మోహన్ జోషి

తిరుపతి సిటీ: భారతీయ సంస్కృతికి ప్రతీకలు తాళపత్ర గ్రంథాలని, వాటిని ఎస్వీయూలో పెద్ద సంఖ్యలో భద్రపరచడం శుభపరిణామమని బెంగళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాకేష్ మోహన్ జోషి ఆనందం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం ఎస్వీయూలోని ప్రాచ్య పరిశోధనా సంస్థను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎస్వీయూలో ఉన్న అపూర్వ తాళపత్ర సంపద తనని ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. భారతీయ సంస్కృతిని ఒక చోట రాశి పోసినట్లుగా గ్రంథాలయం ఉందని కొనియాడారు. గ్రంథాలయంలోని వివిధ లిపులతో ఉన్న తాళపత్రాలను ఆయన పరిశీలించారు. ఎస్వీయూ సంస్థ సంచాలకులు పీసీ వెంకటేశ్వర్లు, డీన్ విజయభాస్కర్‌రావు ఆయనకు సంస్థ ప్రాముఖ్యతను వివరించారు.

సస్యరక్షణతో మెరుగైన ఫలితాలు



వేమూరులో పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

తిరుపతి రూరల్: పంట పొలాల్లో సస్యరక్షణతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తిరుపతి ఎస్వీ వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బీఎల్ఎన్ రెడ్డి పేర్కొన్నారు. బ్రాహ్మణపట్టులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో ఐదో రోజు బుధవారం వేమూరులో పొలాలను సందర్శించారు. వానపాములతో ఎరువులు, బీజామృతం, జీవామృతం, కషాయాల తయారీ, వాటి ఉపయోగం, వాటిని ఉపయోగించే విధానాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయనాల వాడడం వల్ల కలిగే నష్టాల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు అయ్యప్పనాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారులు సరళ, వాణి, గణేష్ కుమార్, లీలావతి, శ్రీకళ పాల్గొన్నారు.

28న మూడు పదవులకు ఎన్నికలు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాద సంఘం కార్యవర్గ అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఈ నెల 28వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఎన్నికల అధికారి వి.లక్ష్మన్న తెలిపారు. ఆయన బుధవారం తిరుపతి కోర్టు ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ఇదివరకు ఇచ్చిన షెడ్యూలులో పేర్కొన్న విధంగా నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. అధ్యక్ష పదవికి టి.గోపీచంద్, ఓ.రాజమాణిక్యం, ఉపాధ్యక్ష పదవికి భవాని శంకర్, మునయ్య, ప్రధాన కార్యదర్శి పదవికి జోసెఫ్‌మార్టిన్, వైష్ణుగం నామినేషన్ దాఖలు చేశారన్నారు. బుధవారం ఎవరూ నామినేషన్లను ఉపసంహరించుకోలేదన్నారు. దీంతో మూడు పదవులకు ఈ నెల 28న ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. మిగతా పోస్టులకు ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

గ్రామీణ వైద్యులను ఆదరించాలి



మాట్లాడుతున్న రాజా సిద్ధార్థ

తిరుపతి కల్చరల్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ఆదరించాలని ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజా సిద్ధార్థ కోరారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో బుధవారం ఏపీ ఆర్ఎంపీ ఫెడరేషన్, పీఎంపీ వైద్యుల సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గ్రామీణ వైద్యుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ జీవో 429ను తీసుకొచ్చారని తెలిపారు. ఆయన అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఆ జీవోను విస్మరించాయని వాపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 20 వేల మంది గ్రామీణ వైద్యులకు సహకారం అందించాలని కోరారు. తమ సంక్షేమాన్ని కాంక్షించిన వారికి రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రుద్రయ్య, ప్రసాద్, బాబురావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజేంద్ర పాల్గొన్నారు.

కనుల పండువగా ఊంజల్ సేవ



నారాయణవనం: మండల కేంద్రంలో టీటీడీ అనుబంధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పంగుణోత్తర ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం అమ్మవారు ఊంజల్‌సేవలో భక్తులను కటాక్షించారు. ఉదయం సుప్రభాతసేవతో నిత్య పూజా కైంకర్యాలు పూర్తి చేశారు. గంట, నైవేద్యం అనంతరం శ్రీపద్మావతీ అమ్మవారికి సర్కారు అభిషేకాన్ని నిర్వహించారు. సాయంత్రం కైంకర్యాల పూర్తి అయిన తర్వాత అమ్మవారిని పట్టుపీతాంబరాలు, స్వర్ణాభరణాలు, సుగంధ పుష్ప మాలికలతో సుందరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింప చేశారు. ఆలయ అంతర ప్రాకారంలో ఊరేగిన అమ్మవారు ఊంజల్ మండపంలో ఊయలలో కొలువుదీరారు. తదుపరి మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ నడుమ ఊయలలో సేద తీరుతున్న అమ్మవారిని దర్శించి భక్తులు తరించారు. తీర్థప్రసాదాలను అందజేశారు. సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పంగుణోత్సవాల సందర్భంగా ఉంజల్ మండపాన్ని కలంకారీ వస్త్రాలతో, పుష్ప తోరణాలతో విశేషంగా అలంకరించారు.



సాక్షిలో వచ్చిన కథనం, టౌన్ క్లబ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహంతో పాటు పేరును కూడా కప్పివేసిన వైనం

ఎన్టీఆర్ విగ్రహానికి పూర్తి ముసుగు

సాక్షి ఎఫెక్ట్..

టౌన్ క్లబ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి అధికారులు ఎట్టకేలకు పూర్తి స్థాయిలో ముసుగు వేశారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అధికారులు తిరుపతి నగరంలో ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేస్తున్నారు. తుడా కార్యాలయం ముందున్న వైఎస్ఆర్ విగ్రహానికి విగ్రహంతో పాటు ఆయన పేరు కూడా కనిపించకుండా ముసుగు వేశారు. టౌన్ క్లబ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి మాత్రం కింద పేరు కనిపించేలా ముసుగు వేశారు. దీనిపై ముసుగు సరిగ్గా వేయండి సారూ.. అన్న శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీనిపై ఎన్నికల అధికారులు స్పందించారు. బుధవారం విగ్రహానికి పూర్తి స్థాయిలో ముసుగు వేశారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా జగనన్న



సోషల్ మీడియా పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వి.హరిప్రసాద్‌రెడ్డి

తిరుపతి సిటీ: పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేది జగనన్న మాత్రమేనని, తిరిగి జగనన్నను సీఎంగా చేసుకోవాలని రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకులు వి హరిప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ విద్యార్థి విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ సదా ఆధ్వర్యంలో బుధవారం సోషల్ మీడియా పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తలరాతలు మార్చేది విద్య అన్నారు. ఈ క్రమంలో నాడు–నేడు కార్యక్రమం చేపట్టి పాఠశాలల రూపురేఖలు మార్చిన సీఎం జగనన్నకు యువత అండగా నిలవాలన్నారు. పేద విద్యార్థుల కోసం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజురీయింబర్స్‌మెంట్, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాకానుక వంటి పథకాలతో పేదలకు అండగా నిలిచారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆలోచించి ఓటు వేయాలని, మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటే భవిష్యత్తుకు భరోసా కలుగుతుందన్నారు.

సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

తిరుపతి రూరల్: మండలంలోని సీగొల్లపల్లిలో ఉన్న సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రుయా మోడల్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు 32 యూనిట్ల రక్తం దానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం వల్ల అత్యవసర సమయాల్లో ప్రాణాలను నిలపవచ్చని కళాశాల చైర్మన్ వై కొండారెడ్డి పేర్కొన్నారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మోడల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ హారిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలసుబ్రమణ్యం, కళాశాల సెక్రటరీ ఆనందరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీ సంగీత కళాశాల వార్షికోత్సవం



ఆచార్య రాణి సదాశివమూర్తిని సత్కరిస్తున్న ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల 64వ వార్షికోత్సవాన్ని బుధవారం కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీ వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న ప్రోత్సాహంతో కళాశాల దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎందరో కళాకారులను సమాజానికి అందిస్తోందని, భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల వైవిధ్యతను చాటడంతో పాటు ఆ కళల వికాసానికి దిక్సూచిగా నిలుస్తోందని వివరించారు. టీటీడీ విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సంగీతం, నృత్యం, వివిధ వాయిద్య సంగీత కోర్సుల ద్వారా కళాశాల వేలాది మంది కళాకారులను తయారు చేస్తోందన్నారు. టీటీడీ లక్ష్య సాధనలో ఎస్వీ సంగీత కళాశాల మరింత నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తూ గొప్ప గొప్ప కళాకారులను అందిస్తూ కళావైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వినుకొండ సుబ్రమణ్యం, రాణి సదాశివమూర్తిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఘనంగా సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, ఎస్వీ నాదస్వర, డోలు పాఠశాల విభాగాధిపతి ఈశ్వరమ్మ, డోలు హెచ్‌వోడీ వైఎల్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని ఆదరించండి

- జగనన్నను మరోసారి సీఎంగా చూద్దాం
- 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి



ఓటు అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి



చెవిరెడ్డి లక్ష్మిని గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు

చంద్రగిరి(తిరుచానూరు): 'జగనన్న పాలనలో ప్రజలందరికీ ఎంతో మేలు జరిగింది. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికే చేర్చారు. అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించండి. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులను పరుగు పెట్టిస్తారు' అని చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. ఆమె బుధవారం తిరుచానూరు పంచాయతీలో సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధుతో కలిసి 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమం చేపట్టారు. ఆమెను స్థానికులు గజమాలతో సత్కరించారు. చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేశారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలోనూ చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు ఆత్మీయ స్వాగతం పలికారు. తప్పకుండా మోహిత్‌ను ఆశీర్వదిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగిల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు



సింగిల్ విండో చైర్మన్ హేమాద్రిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీటీసీ యోగానందరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి

తిరుపతి రూరల్: మల్లంగుంట సింగిల్ విండో చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు హేమాద్రిరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ యోగానందరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, శ్రీరాములురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆయనను గజమాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

కండలేరును సందర్శించిన ట్రైనీ కలెక్టర్

రాపూరు: మండలంలోని కండలేరు జలాశయాన్ని ట్రైనీ కలెక్టర్ సంజన సింహ బుధవారం సందర్శించారు. జలాశయం నిర్మాణం, నీటి సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ రామిరెడ్డి, డీఈలు విజయరామిరెడ్డి, నాగేశ్వరావు, ఏఈ తిరుమలయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

తలకోన హుండీ ఆదాయం రూ.7,27,193

భాకరాపేట : తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.7,27,193 ఆదాయం వచ్చినట్లు ఈవో మునిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలయంలో బుధవారం హుండీలోని కానుకలను లెక్కించినట్టు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 20 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.7,27,193, అలాగే అన్నదానం హుండీ ద్వారా రూ.12,130 వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు నాగిరెడ్డి, మంజుల, సురేష్, మధుసూదనశెట్టి, జయంత్, రాజేశ్వరి, గంగోజి, ఆలయ ప్రధాన అర్చకులు శివప్రసన్నశర్మ, ఆలయ ఈవో జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న గొల్లపల్లి సిద్దార్థ కళాశాల విద్యార్థులు

తిరుపతి రూరల్ : మండలంలోని సీగొల్లపల్లిలో ఉన్న సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం రుయా మోడల్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో విద్యార్థులు 32 యూనిట్ల రక్తం దానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం వల్ల అత్యవసర సమయాల్లో ప్రాణాలను నిలపవచ్చని కళాశాల చైర్మన్ వై కొండారెడ్డి పేర్కొన్నారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మోడల్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ హారిక, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలసుబ్రమణ్యం, కళాశాల సెక్రటరీ ఆనందరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు


కవాతు చేస్తున్న పోలీసులతో సీఐ రాజగోపాల్

పాకాల : మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు సీఐ రాజగోపాల్ తెలిపారు. ఆయన బుధవారం అచ్చమ్మ అగ్రహారం, వడ్డేపల్లి, పోలిశెట్టిగారిపల్లి, గాదంకి, పులివర్తివారిపల్లిలో కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ముందుగానే రౌడీషీటర్లు, నేర చరిత్ర ఉన్నవారిని బైండోవర్ చేశామని తెలిపారు. ఓటర్లు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, స్థానిక, కేంద్ర పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామని భరోసా కల్పించారు.

48 గంటల్లో ఫైబర్‌నెట్ సమస్యల పరిష్కారం

తిరుపతి సిటీ: ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ సంస్థ బాంక్సుల్లో సాంకేతిక సమస్యల కారణంగా ప్రసారాల్లో అంతరాయం కలిగిందని ఆ సంస్థ ఎండీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. 48 గంటల్లో సమస్యను పరిష్కరించి తిరిగి ప్రసారాలను కొనసాగిస్తామని తెలియజేశారు. అంతరాయానికి చింతిస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

భారతీయ సంస్కృతికి ప్రతీకలు తాళపత్రాలు


ఎస్వీయూలో తాళపత్ర గ్రంథాలయంలో రాకేష్ మోహన్ జోషి

తిరుపతి సిటీ: భారతీయ సంస్కృతికి ప్రతీకలు తాళపత్ర గ్రంథాలని, వాటిని ఎస్వీయూలో పెద్ద సంఖ్యలో భద్రపరచడం శుభపరిణామమని బెంగళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాకేష్ మోహన్ జోషి ఆనందం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం ఎస్వీయూలోని ప్రాచ్య పరిశోధనా సంస్థను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎస్వీయూలో ఉన్న అపూర్వ తాళపత్ర సంపద తనని ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. భారతీయ సంస్కృతిని ఒక చోట రాశి పోసినట్లుగా గ్రంథాలయం ఉందని కొనియాడారు. గ్రంథాలయంలోని వివిధ లిపులతో ఉన్న తాళపత్రాలను ఆయన పరిశీలించారు. ఎస్వీయూ సంస్థ సంచాలకులు పీసీ వెంకటేశ్వర్లు, డీన్ విజయ భాస్కర్‌రావు ఆయనకు సంస్థ ప్రాముఖ్యతను వివరించారు.

ఎన్నికల్లో మోహిత్‌రెడ్డిని ఆదరించండి

- జగనన్నను మరోసారి సీఎంగా చూద్దాం
- 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి


మోహిత్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి


చెవిరెడ్డి లక్ష్మి, సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధును గజమాలతో సత్కరిస్తున్న స్థానికులు

చంద్రగిరి(తిరుచానూరు) : 'జగనన్న పాలనలో ప్రజలందరికీ ఎంతో మేలు జరిగింది. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికే చేర్చారు. అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించండి. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులను పరుగు పెట్టిస్తారు' అని చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. ఆమె బుధవారం తిరుచానూరు పంచాయతీలో సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధుతో కలిసి 'మీతోనే.. మీ మోహిత్' కార్యక్రమం చేపట్టారు. ఆమెకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించారు. చెవిరెడ్డి లక్ష్మి ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేశారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.978 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్టు వివరించారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలోనూ చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు ఆత్మీయ స్వాగతం పలికారు. తప్పకుండా మోహిత్‌ను ఆశీర్వదిస్తామని, కరోనా సమయంలో తమకు చేసిన సాయం ఎన్నటికీ మరవలేమని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చెవిరెడ్డి లక్ష్మికి హారతి పడుతున్న మహిళలు, తన బిడ్డను ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న చెవిరెడ్డి లక్ష్మి

వివక్ష లేకుండా పరిపాలన


గడప గడపకూ మహాపాదయాత్రలో పాల్గొన్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, నాయకులు

పాకాల : ఎన్నికల అనంతరం వివక్ష చూపకుండా పరిపాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం దామలచెరువు పంచాయతీ కొమ్మేపల్లి, కొండేపల్లి, కొండేపల్లి హరిజనవాడ, రాజీవ్‌కాలనీ, బాలిరెడ్డిగారిపల్లి ఎస్టీ కాలనీ, ఇందిరానగర్, ముబ్బునాయనపల్లి, గొల్లపల్లి, గొల్లపల్లి హరిజనవాడ, చిటిమనాయన చెరువుపల్లి, చిటిమనాయన చెరువుపల్లి జోగులవారి ఇండ్లు, మంగినాయనపల్లి, మంగినాయనపల్లి జోగులవారి ఇండ్లు గ్రామాల్లో గడప గడపకు మహాపాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. తమ గ్రామంలో జరిగిన అభివృద్ధిని, పంచాయతీలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను తెలియజేశారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదేనని గుర్తు చేశారు. నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలిచిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబాన్ని ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కొండేపల్లి దళితవాడలో విశ్రాంత డీజీపీ భాస్కరయ్య కుమారుడు మహాసముద్రం మోహన్ హర్షిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆయన హర్షిత్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ విధివిధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, పార్టీ మండల కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, ఏఎంసీ చైర్మన్ లింగయ్య, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, కపిలీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సునిత, కోఆప్షన్ మెంబర్ ఖాజామస్తాన్, రహీం, వినాయక, మనోహర్‌రెడ్డి, ధనుంజయ రెడ్డి, గణపతిరెడ్డి, విశ్వనాథరెడ్డి, కళావతి, మహ్మద్, సురేష్, నాగూర్‌బాష, భక్తవత్సలం, రాజారెడ్డి, ఆంజనేయులు, లోకేష్, హేమంత్ రెడ్డి, విజయ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మహాసముద్రం మోహన్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కడదాం


చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

రామచంద్రాపురం: సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి పట్టం కడదామని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన బుధవారం పాత వేపకుప్పం, మిట్ట వేపకుప్పం, కొత్త వేపకుప్పం, వేపకుప్పం ఎస్టీకాలనీ, కూనేపల్లి హరిజనవాడ, కూనేపల్లిలో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చేసిన మేలును గుర్తుంచుకుని చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, మండల ఇన్‌చార్జులు సుధాకర్‌రెడ్డి, గణపతి నాయుడు, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచి హిమాల్‌రెడ్డి, నాయకులు యశ్వంత్, చంద్రబాబు, బీకిరెడ్డి, సిద్ధమునిరెడ్డి, మణిరెడ్డి, నారాయణరెడ్డి, గురునాథరెడ్డి, రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

సస్యరక్షణతో మెరుగైన ఫలితాలు


వేమూరులో పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

తిరుపతి రూరల్: పంట పొలాల్లో సస్యరక్షణతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తిరుపతి ఎస్వీ వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి బీఎల్ఎన్ రెడ్డి పేర్కొన్నారు. బ్రాహ్మణపట్టులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో ఐదో రోజు బుధవారం వేమూరులో పొలాలను సందర్శించారు. వానపాములతో ఎరువులు, బీజామృతం, జీవామృతం, కషాయాల తయారీ, వాటి ఉపయోగం, వాటిని ఉపయోగించే విధానాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, రసాయనాల వాడడం వల్ల కలిగే నష్టాల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ రైతు అయ్యప్పనాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారులు సరళ, వాణి, గణేష్ కుమార్, లీలావతి, శ్రీకళ పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో కలెక్టర్ లక్ష్మీశ


అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

చంద్రగిరి (తిరుచానూరు) : తిరుచానూరు పద్మావతి అమ్మవారిని బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ దర్శించుకున్నారు. ఆలయ వద్దకు చేరుకున్న ఆయనకు సూపరింటెండెంట్ శ్రీవాణి, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా సింగిల్ విండో చైర్మన్ జన్మదిన వేడుకలు


సింగిల్ విండో చైర్మన్ హేమాద్రిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీటీసీ యోగానందరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి

తిరుపతి రూరల్: మల్లంగుంట సింగిల్ విండో చైర్మన్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు హేమాద్రి రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ యోగానందరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యంరెడ్డి, శ్రీరాములురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు ఆయనను గజమాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నిరంతరం పేదల సంక్షేమ, అభివృద్ధి కోసం తపించే నాయకుడు హేమాద్రిరెడ్డి అని నాయకులు కొనియాడారు.

నేడు తిప్పిరెడ్డిగారిపల్లెలో పల్లెబాట

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీలో గురువారం వైఎస్సార్‌సీపీ పల్లెబాట కార్యక్రమం చేపట్టనున్నట్టు పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి తెలిపారు. చిన్నగొట్టిగల్లులో బుధవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తిప్పిరెడ్డిగారిపల్లె పంచాయతీలో జరిగే పల్లెబాటలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరనున్నట్టు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొనాలని కోరారు. సమావేశంలో జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మనోహర్, మునిరాము తదితరులు పాల్గొన్నారు.

చేసిన మంచిని గుర్తించి ఆశీర్వదించండి


పనపాకం పంచాయతీలో ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి : ఐదేళ్ల పాలనలో సీఎం జగనన్న, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసిన మంచిని గుర్తుంచుకుని ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చెవిరెడ్డి మంజుల కోరారు. ఆమె బుధవారం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్ రెడ్డితో కలిసి పనపాకం పంచాయతీలో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవతలకు పూజలు చేశారు. అనంతరం ప్రతి గడపకూ వెళ్లి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రభుత్వం నుంచి వారు పొందిన లబ్ధిని తెలియజేశారు. చేసిన మంచిని గుర్తించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల అక్కడి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వరలక్ష్మి, నాయకులు గోపాల్, నాగేశ్వరరావు, మునిరాజ, నాగభూషణం, మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

దంత సమస్యలను అశ్రద్ధ చేయరాదు


విద్యార్థులతో సెవెన్స్ హిల్స్ ఫార్మసీ కళాశాల విద్యార్థినులు

రామచంద్రాపురం: దంత సమస్యలను అశ్రద్ధ చేయకుండా చికిత్స చేయించుకోవాలని చిత్తూరు ఈసీహెచ్ఎస్ డెంటల్ ఆఫీసర్ హారతి తెలిపారు. మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సంతోషకరమైన నోరు, సంతోషకరమైన శరీరం అనే అంశంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం వెంకట్రామాపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బొమ్మల సహాయంతో దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరంజన్‌బాబు, కరస్పాండెంట్ సుమలత, అకడమిక్ డైరెక్టర్ శరవణ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ జ్యోతి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి


షేక్ హుస్సేన్ సాహెబ్‌కు నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మట్టా మధుసూదన్‌రెడ్డి

చంద్రగిరి: మండలంలోని అగరాలకు చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ కార్యకర్త షేక్ హుస్సేన్ సాహెబ్(95) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథ రెడ్డి, మట్టా మధుసూదన్ రెడ్డి అక్కడికి చేరుకుని ఆయన భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుంచి షేక్ హుస్సేన్ సాహెబ్ పార్టీ కోసం ఎంతో శ్రమించారని గుర్తు చేసుకున్నారు. నిజాయితీ గల కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని వాపోయారు. షేక్ హుస్సేన్ సాహెబ్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దేవారెడ్డి, షేక్ మహబూబ్ బాష, షఫీ, ఉస్మాన్, మహ్మద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీ సంగీత కళాశాల వార్షికోత్సవం


రాణి సదాశివమూర్తిని సత్కరిస్తున్న ఎస్వీ సంగీత కళాశాల ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: శ్రీవేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల 64వ వార్షికోత్సవాన్ని బుధవారం కళాశాల ఆవరణలోని ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్వీ వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టీటీడీ అందిస్తున్న ప్రోత్సాహంతో కళాశాల దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. ఆరు దశాబ్దాలుగా ఎందరో కళాకారులను సమాజానికి అందిస్తోందని, భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళల వైవిద్యతను చాటడంతో పాటు ఆ కళల వికాసానికి దిక్సూచిగా నిలుస్తోందని వివరించారు. టీటీడీ విద్యాశాఖాధికారి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సంగీతం, నృత్యం, వివిధ వాయిద్య సంగీత కోర్సుల ద్వారా కళాశాల వేలాది మంది కళాకారులను తయారు చేస్తోందన్నారు. టీటీడీ లక్ష్య సాధనలో ఎస్వీ సంగీత కళాశాల మరింత నైపుణ్యతతో కూడిన విద్యను అందిస్తూ గొప్ప గొప్ప కళాకారులను అందిస్తూ కళావైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వినుకొండ సుబ్రమణ్యం, రాణి సదాశివమూర్తిని ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఘనంగా సత్కరించారు.